సాయన్న బిడ్డను గెలిపించుకుందాం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత నామినేషన్ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

కంటోన్మెంట్, ఏప్రిల్ 23: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గ్యాని నివేదిత నామినేషన్ కార్యక్రమం మంగళవారం సాదాసీదాగా జరిగింది. ఉదయం కార్ఖానాలోని తన క్యాంపు కార్యాలయంలో తల్లి గీతమ్మకు పాదాభివందనాలు చేసి ఆశీర్వాదాలు తీసుకుని దివంగత ఎమ్మెల్యే, తన తండ్రి సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కార్ఖానాలోని క్యాంపు కార్యాలయం నుంచి నేరుగా కారులో కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డితో పాటు బోర్డు మాజీ సభ్యులతో పాటు ఎనిమిది వార్డులతో సహా మోండా డివి జన్ నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధసంఘాల సభ్యులతో కలిసి చేరుకున్నారు. కంటోన్మెంట్ బోర్డు కార్యాలయానికి చేరుకున్న సమయంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్వాగతం పలికి అభ్యర్థి నివేదితకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అగ్రపథాన నిలిపిన దివంగత ఎమ్మెల్యే సాయన్న ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్న నివేదితను ప్రజలు గెలిపించుకోవాలన్నారు. సాయన్న చేసిన నిరంతర కృషితోనే కంటోన్మెంట్ అన్ని రంగాల్లో దూసుకుపోతుందని, ఉచిత మంచినీటి పథకాన్ని కంటోన్మెంట్లో ప్రవేశపెట్టించిన సాయన్న కంటోన్మెంట్ వాసులకు నీటి గోసను తీర్చారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే నిధులతో కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశారని, సాయన్న బిడ్డగా వస్తున్న నివేదితకు అవగాహన ఉందన్నారు. మరోసారి కంటోన్మెంట్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో ఇంకా అభివృద్ధిని సాధించాలంటే నివేదితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్, అనితాప్రభాకర్, లోక్‌నాథం, నళినికిరణ్, నేతలు టీఎన్ శ్రీనివాస్, దేవులపల్లి శ్రీనివాస్, మురళీయాదవ్, భాస్కర్ ముదిరాజ్, సాయికిరణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేయడానికి బయలుదేరుతున్న సమయంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత



నామినేషన్ వేయడానికి ముందు విజయకేతనం చూపిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి తదితరులు

నామినేషన్ వేసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితకు బోర్డు కార్యాలయం వద్ద శుభాకాంక్షలు తెలుపుతున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కేసీఆర్ లైవ్ షోను సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ కుటుంబ సభ్యులతో కలిసి వీక్షిస్తుండగా, ప్యారడైజ్ వద్ద యువకులు సెల్‌ఫోన్‌లో తిలకిస్తున్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి
మద్దతుగా ప్రచారం

సికింద్రాబాద్, ఏప్రిల్ 23: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో నేటి నుంచి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కి మద్దతుగా ఇంటింటికీ ప్రచారం చేపడుతామని కార్పొరేటర్ హేమ తెలిపారు.బుధవారం సాయంత్రం 5 గంటలకు భవానీ నగర్ నుంచి ఇంటింటా ప్రచారం ప్రారంభం అవుతుందన్నారు.కావున నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డికి
క్షమాపణ చెప్పాలి

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 23: సీఎం రేవంత్‌రెడ్డిపై కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆయూబ్ ఖాన్, గజ్వేల్ భరత్ తెలిపారు. మంగళవారం కార్ఖానాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని కొత్త సంజీవరెడ్డి అన్నారు. మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలందరూ నీ ఇంటిని ముట్టడిస్తామన్నారు.

బీజేపీ ప్రభుత్వం
చేసింది ఏమీ లేదు

చిక్కడపల్లి, ఏప్రిల్ 23 : ప్రజలకు బీజేపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని సకల జనుల చర్చా వేదిక కన్వీనర్ దొమ్మాట వెంకటేశ్ విమర్శించారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వేదిక ఆధ్వర్యంలో 'ప్రమాదంలో ప్రజాస్వామ్యం' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దొమ్మాట వెంకటేశ్ మాట్లాడుతూ.. పదేండ్లుగా మత రాజ్యం కొనసాగుతుందన్నారు. బీజేపీ పాలన అంతా మతం పునాదుల మీద నడుస్తుందని విమర్శించారు. అభివృద్ధి అంతా కుంటుపడిందన్నారు. మోదీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా లౌకిక ప్రజాశక్తులన్నీ ఏకమై ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు..
ట్రేడ్ యూనియన్ మద్దతు

సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుకు తమ మద్దతు తెలుపుతున్న తెలంగాణ ఆటో మోటార్స్ , డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ నేతలు

సికింద్రాబాద్,ఏప్రిల్ 23: తెలంగాణ ఆటో మోటార్స్ , డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ (టాటూ) నాయకులు బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆధ్వర్యంలో సికింద్రాబాద్ టకరాబస్తీలోని పద్మారావు నివాసంలో ఆటో యూనియన్ సభ్యులు కలిసి తమ మద్దతు ప్రకటించారు. అందులో భాగంగా తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య తెలిపారు. ప్రచార కార్యక్రమాలను నేడు బుధవారం నుంచి ముమ్మరంగా జరుపుతామని వేముల మారయ్య తెలిపారు. ఉన్న కొద్ది రోజులు అందరూ బాగా కష్టపడి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని యూనియన్ సభ్యులకు ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు డి.శ్రీనివాస్ , నిరంజన్ , పెద్దిరాజు , రాకేష్ , కుమార్ , ఎల్లయ్య , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ జవాబు పత్రాల నకలు
పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 23: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 5లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

భూలక్ష్మమ్మ దేవాలయంలో.. బొల్లారం డౌటన్ బజార్‌లో పౌర్ణమి రోజును పురస్కరించుకొని మంగళవారం భూలక్ష్మమ్మ దేవాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవ రెడ్డి,సీనియర్ నాయకులు నరసింహన్,ఆయూబ్ ఖాన్,బాల్‌రాజు,అర్వింద్ తదితరులు పాల్గొన్నారు. – బొల్లారం

ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను
మెజార్టీతో గెలిపించుకుంటాం

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ హేమలత లక్ష్మీపతి

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 23 : అభివృద్ధిని పట్టించుకోని బీజేపీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధిచెబుతారని బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత లక్ష్మీపతి అన్నారు. మంగళవారం బన్సీలాల్‌పేట్ డివిజన్ బూత్ స్థాయి ముఖ్యనాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధతో అనేక అభివృద్ధి పనులు చేశారన్నారు. ఎంపీగా, కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదన్నారు. ఈ సారి ఎన్నికల్లో కిషన్‌రెడ్డికి ఓటమి తప్పదన్నారు. రాబోయే ఎన్నికల్లో సికింద్రాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేయలేదన్న విషయాన్ని ప్రజలకి తీసుకెళ్తామన్నారు. తమ డివిజన్‌లో బూత్‌స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ ఎంతో పటిష్టంగా ఉన్నదని, అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే ఈసారి బీఆర్ఎస్ అత్యధిక ఓట్లను సాధిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలకు మరింత ఉత్సాహం అందించడానికి ఈ నెల 25న మహబూబ్ కళాశాలలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్యక్షతన నియోజకవర్గం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కేటీఆర్, ఎంపీ అభ్యర్థి టి.పద్మారావులు హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు.

మహనీయులను
స్మరించుకోవడం బాధ్యత

సుల్తాన్‌బజార్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులను స్మరించుకోవడం బాధ్యత అని ఓయూ తెలుగు ప్రొఫెసర్ సి.కాశీం అన్నారు. మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం, బడుగు బలహీన వర్గాల కోసం మహనీయుల త్యాగాలను క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.నవనీత, హాస్టల్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకట రమణ పాల్గొన్నారు.

వందశాతం ఓటింగ్
జరిగేలా చూడాలి

అవగాహన కల్పిస్తున్న అధికారులు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 23 : పీడబ్ల్యూడీ ఓటర్లు ఓటు వేయడంలో ఇతరులకు స్ఫూర్తి గా నిలవాలని.. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్‌లకు వచ్చేందుకు వారికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని జూబ్లీహిల్స్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, సికింద్రాబాద్ ఆర్డీఓ దశరథ్ సింగ్ రాథోడ్ పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో వందశాతం ఓటింగ్ సాధించేలా 'స్వీప్' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూసీడీ డీపీఓ, నోడల్ ఆఫీసర్ వెంకటకిషన్‌రావుతో కలిసి పర్సన్‌విత్ డిజేబుల్ ఓటర్లకు 'సక్షం' యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ఓ రాథోడ్ మాట్లాడుతూ.. పోలింగ్ డే రోజు పోలింగ్ స్టేషన్‌లకు వచ్చేందుకు 'సక్షం' యాప్‌లో నమోదు చేసుకున్న పీడబ్ల్యూడీ ఓటర్లకు వీల్‌చైర్లు, ప్రత్యేక వాహనాలను ఇంటివద్దకు పంపిస్తామన్నారు. ప్రతి ఒక్క ఓటరు పోలింగ్‌లో పాల్గొని వందశాతం ఓటింగ్ నమోదు చేసేందుకు కృషి చే యాలని.. అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవడంలో స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాసరావు, ఆర్‌పీలు, వీఆర్‌పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

టకారాబస్తీలోని అశోక యువజన సంఘం హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు

నామాలగుండు హనుమాన్ ఆలయంలో..

మార్మోగిన..హనుమాన్ ఆలయాలు

పాల్గొన్న ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

సికింద్రాబాద్ జోన్ బృందం/అడ్డగుట్ట/బేగంపేట్/ఉస్మానియా యూనివర్సిటీ/మారేడ్‌పల్లి, ఏప్రిల్ 23:జై శ్రీరామ్... జై వీర హనుమాన్ అంటూ యువకుల ర్యాలీలతో వీధులన్నీ మార్మోగాయి. నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట్ట,సీతాఫల్‌మండి,మెట్టుగూడ,తార్నాక,బౌద్ధనగర్ డివిజన్‌ల పరిధిలో ఉన్న రామాలయాలు ,హనుమాన్ దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి.

సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు టకారాబస్తీలో ఉన్న హనుమాన్ ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తుకారాంగేట్ వద్ద..

హనుమాన్ శోభాయాత్రను పురస్కరించుకొని తుకారాంగేట్ సుభాష్ విగ్రహం వద్ద శ్రీ పహాడి హనుమాన్ అభివృద్ధి, పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు.

బేగంపేట్‌లో..

హనుమాన్ జయంతిని నియోజకవర్గ ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ రాంగోపాల్‌పేట్‌లోని కాచ్‌బౌలి, నల్లగుట్ట మార్కెట్, ఆర్పీ రోడ్డు, కుర్మబస్తీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన హనుమాన్ దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

తార్నాక డివిజన్‌లో..

తార్నాక డివిజన్‌లో హనుమాన్ శోభాయాత్ర వేడుకలను నిర్వహించారు. తార్నాక డివిజన్‌లోని హనుమాన్‌నగర్, లాలాపేట, కింతీ కాలనీ, శ్రీపురి కాలనీల్లో నిర్వహించిన ఉత్సవాల్లో తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో..

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మారేడ్‌పల్లిలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ప్రాంగణంలో ఉన్న హనుమాన్ ఆలయంలో ఆలయ చైర్మన్ సి. సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు.



హనుమాన్ పూజల్లో పాల్గొన్న తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్లు

అన్నదానం: హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం న్యూ బోయిన్‌పల్లిలోని పెద్దతోకట్ట వద్ద ఉన్న ద్యాస ఆంజనేయస్వామి దేవాలయం వద్ద కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ సభ్యురాలు అనితాప్రభాకర్‌లు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. – కంటోన్మెంట్

తాడ్‌బండ్ హనుమాన్..

నగర ప్రజలకు నరకం: మేడారం జాతర మరువక ముందే మరో ఇబ్బంది పడాల్సి వస్తున్నది ప్రయాణికులు. ఓ పక్క దంచికొడుతున్న ఎండాకాలం.. మరోపక్క సరిపడా బస్సులు లేక అవస్థలు పడుతున్న ప్రయాణికులు.. ఎండవేడిమికి తట్టుకోలేక బస్‌స్టాప్‌లో ప్రయాణికులు గంటల తరబడి ఎదురుచూస్తూ అవస్థలు పడుతున్నారు. మంగళవారం సికింద్రాబాద్ బస్‌స్టాప్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న దృశ్యం కనిపించింది. ప్రయాణికుల బాధను అర్థం చేసుకొని వారికి సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలని పలువురు ప్రయాణికులు ప్రభుత్వాన్ని , ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, **Mrs.Sidda Devaraj,** this notice is hereby given to the general public that my client is the owner of the property being Residential House bearing No.38 consisting of Ground and First Floor (now in dilapidated condition) on land admeasuring 210.97 sq.yds situated at Picket, Secundrabad having acquired the same vide a Registered Sale Deed bearing No.253 of 2012 dated 29.02.2012 from Mrs.K.Sulochana w/o late Rama Rao and her three children Mr.K.Mohan, Mr.K.Sudhakar and Mrs.C.Nandita; who in turn acquired the same from Late Mr.Rama Rao (who is the husband and father respectively) through succession and who in turn acquired the same from his mother Late Mrs.K. Maniamma through succession; who in turn purchased the same vide Registered Sale Deed bearing No.251 of 1923 dated 28.03.1923 from Mrs.Ambaty Gowramma.
It is informed to the general public that my client, has lost/ misplaced the original link document of the property i.e Registered Sale Deed bearing No.251 of 1923 dated 28.03.1923 and the same is not available in original with my client.
Further, my client is intending to sell the property to one Mr.M.Venkanna and It is further informed that, any person who has foundor who finds the above mentioned Title deed, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone and if any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within **10 days** from the date of publication of this notice with relevant documents in support of their claim.

Sd/- **K.Ramratan Reddy,** Advocate,
A13, Ground Floor, Vikrampuri Colony,
Secundrabad-500 009, Cell: 9390399911,
Email:k3r.advocate@gmail.com